తెలుగు

# 1. సువార్త వెలుగు తూర్పున భారతదేశములో ప్రకాశించుచున్నది

# 2. ఒక దూత గొప్ప ఆస్సిలేటింగ్ లైటుతో పరలోకం నుండి తూర్పు వైపుకు దిగి వచ్చుచున్నాడు

# 3. సీయోను పర్వత బల ప్రదర్శన

ఒక క్లుప్త త్వరిత వర్తమానము

ఈ వర్తమానములు సహో॥ యస్.థామస్ గారిచే ఆంగ్ల భాషలో స్వహస్తాలతో వ్రాయబడినవి. దీనిని తెలుగులోనికి యధాతథంగా తర్జుమా చేయుటకు టి.నర్సాపురం అత్యున్నత సంఘ విశ్వాసుల ద్వారా సకల ప్రయత్నములు చేయడమైనది. ఈ వర్తమానము **2024** వ సం॥ములో టి.నర్సాపురం విశ్వాసుల సహకారముతో ముద్రించి ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

(గమనిక : ఈ వర్తమానములో గొప్ప ప్రవక్త బ్రెన్‌హాము యొక్క సందేశముల నుండి కొన్ని ఆధారములు పెట్టడము జరిగినది. అవి ఇంటర్‌నెట్‌లో ఉన్న బ్రెన్‌హాం తెలుగు వర్తమానముల తర్జుమాలో కొన్ని తప్పులు ఉండుట వలన, వాటిని సరి చేసి ఈ వర్తమానములో పొందుపరచడము జరిగినది.)


**అత్యున్నత సంఘము**

**టి.నర్సాపురం**

**ఏలూరు జిల్లా, ఇండియా**

**9393831167**

www.therealsuperchurch.com

# సువార్త  వెలుగు తూర్పున భారతదేశములో ప్రకాశించుచున్నది

గొప్ప ప్రవక్త బ్రెన్‌హాము దినములలో, సువార్త వెలుగు సూర్యుని మార్గాన్ని అనుసరించుచూ పశ్చిమ తీరానికి వెళ్ళియున్నది. సువార్త వెలుగు మరింత ముందుకు వెళ్ళిన యెడల, అది మరలా తూర్పు వైపునకే వెళ్ళునని గొప్ప ప్రవక్త బ్రెన్‌హాము చెప్పియున్నారు. కావున, ఖచ్చితముగా వర్తమానము  మరలా ఒక తూర్పు దేశమునకు వెళ్ళవలసియున్నది.

"..తూర్పు నుండి పశ్చిమమునకు నాగరికత ఏ విధముగా ప్రయాణించినదో సువార్త కూడా దానిని వెంబడిస్తూ ఆలాగుననే ప్రయాణించినది. ఇప్పుడు పశ్చిమానికి వచ్చిన ఈ సువార్త ముందుకు ఇక ఎక్కడికి ప్రయాణించలేదు, వెళ్ళుటకు ఇక చోటు లేనందున తిరిగి అది తూర్పునకే ప్రయాణించవలెను."

– ఒక నమ్మలేని నిజము(16)

"నాగరికత తూర్పు నుండి పశ్చిమమునకు ప్రయాణించినదని మనందరికీ తెలుసును... మరియు నాగరికత తూర్పు నుండి పశ్చిమమునకు సాగిపోయినది, ఎందుకనగా అది సూర్యుని వెంబడించినది, ఇప్పుడు అది మనకు పడమటి తీర ప్రాంతము వరకు వ్యాపించియున్నది. ఇంకా ముందుకు వెళ్లిన యెడల, మరలా

మనము తూర్పునకే వచ్చెదము. చూశారా. అందువలన మనము మార్గము చివరలో ఉన్నాము.”

– సాయంకాలపు వర్తమానికుడు (25)

“ఇప్పుడు, సూర్యుడు తూర్పున ఉదయించి పడమట అస్తమించును. అది మార్పు చెందదు, ఎల్లప్పుడూ అదే సూర్యుడు. మరియు పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, దేవుని కుమారుడైన యేసుక్రీస్తు, ఆయన తూర్పులో, తూర్పు ప్రజల యొద్దకు వచ్చియున్నాడు… నాగరికత సూర్యునితో పాటుగా ప్రయాణించినట్లుగా, అది తూర్పు నుండి పడమటికి వచ్చుచుండెను, మరియు ఇప్పుడు మనము పడమటి తీరమున ఉన్నాము… ఇంతకంటే మనము ముందుకు వెళ్ళినట్లయితే మనము మరలా తూర్పునకు వెళ్ళెదము.”

– అంత్య-కాల సువార్త (37)

“…నాగరికత పశ్చిమానికి ప్రయాణించియున్నది. సంఘము కూడా పశ్చిమదిశకే వెళ్ళియున్నది. మనము ఇప్పుడున్న దానికన్నా ఇంకా ముందుకు వెళ్ళినచో, మరల తూర్పుకే వచ్చెదము.”

– వెలుగును ప్రసరింపచేయగల ఒకాయన ఉన్నాడు(82)

**ఈ సందేశము వేరొక దేశానికి, వేరొక ప్రజలకు వెళ్ళనైయున్నది.**

“…అయితే ఇప్పుడు ఏదో ఒక కార్యము జరుగుటకు ఆరంభించునప్పుడు, ఒక ఘడియ వచ్చుచున్నది. సందేశము వేరొక దేశానికి, వేరొక ప్రజలకు వెళ్ళనైయున్నది …”

– ఏర్పరచబడిన దేవుని యొక్క మార్గము (110)

**బలిష్ఠుడైన దూత పరలోకమునుండి దిగివచ్చుట:**

“బలిష్ఠుడైన వేరొక దూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించుకొని యుండెను, ఆయన శిరస్సుమీద ఇంద్రధనుస్సుండెను ఆయన ముఖము సూర్యబింబమువలెను ఆయన పాదములు అగ్నిస్తంభముల

సీయోను నివాసులారా, బహుగా సంతోషించుడి; యెరూషలేము నివాసులారా, ఉల్లాసముగా ఉండుడి; నీ రాజు నీతిపరుడును రక్షణ గలవాడును దీనుడునై, గాడిదను గాడిద పిల్లను ఎక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడు.”

– జెకర్యా 9:9

# గాడిదపై వచ్చుట






పరిశుద్ధాత్మ నాలో ఉన్న విధముగా
యేసు మరియు తండ్రి ఒకటిగా,
ఒకే వ్యక్తిగా ఉన్నారు.
– ముద్రల మీద ప్రశ్నలు మరియు జవాబులు(180)

“పశ్చిమములో తెల్ల గాడిదపై స్వారీ చేసినది యేసు క్రీస్తే
– ఆ పర్వతము మీది ఆకర్షణ ఏమిటి? (21,44)

# గాడిదపిల్లపై వచ్చుట



“...నేను మరొకసారి ఈ మార్గము గుండా ప్రయాణించెదనని నేను నమ్ముచున్నాను. నేను ఒక వర్తమానమును తీసుకుని రావలసియున్నది.”
– హిమమంత తెల్లగా నున్న పావురపు రెక్కల పైన(77)

“ అయితే సరిగ్గా ఆయన చెప్పినట్లుగా నేనొక వర్తమానమును ప్రపంచమంతా మోసుకుని వెళ్ళాను! మరియు దేవుని కృపను బట్టి నేను మరలా వెళ్ళుచున్నాను. కారణము చేత కాదుగాని, ఒక ఆజ్ఞను బట్టియే! హల్లెలూయా!
– నీ స్వబుద్ధిని ఆధారము చేసుకొనక(71)



ఇప్పుడు క్రీస్తు బ్రెన్‌హామ్ ఒక నల్ల గాడిద పిల్లపై స్వారీ చేయుచున్నారు – ఆయనే తూర్పు వైపున ఉన్న సహో॥ ఎస్.థామస్



వలెను ఉండెను. ఆయన చేతిలో విప్పబడియున్న యొక చిన్న పుస్తకముండెను. ఆయన తన కుడిపాదము సముద్రముమీదను ఎడమ పాదము భూమి మీదను మోపెను"

– ప్రకటన 10 : 1, 2

ప్రకటన 10 : 1 నుండి 7 లోని బలిష్ఠుడైన దూత, తన చేతిలో విప్పబడియున్న ఒక పుస్తకముతో నిలబడియుండెను. ఇది ముద్రలు విప్పుటకు క్రీస్తు యొక్క రాకడను సూచించుచున్నది.

**ప్రవచనము :**

"సీయోను నివాసులారా, బహుగా సంతోషించుడి; యెరూషలేము నివాసులారా, ఉల్లాసముగా ఉండుడి; నీ రాజు నీతిపరుడును రక్షణగలవాడును దీనుడునై, గాడిదను గాడిద పిల్లను ఎక్కి నీయొద్దకు వచ్చుచున్నాడు."

– జెకర్యా : 9 : 9

పశ్చిమములో **తెల్ల గాడిద**పై స్వారీ చేసియున్నది యేసుక్రీస్తు.

– ఆ పర్వతము మీద ఆకర్షణ ఏమిటి ? (44)

ఇప్పుడు, సహో॥ థామస్ ఎప్పుడుయితే "విప్పబడిన ముద్రలను" బయలుపరిచియున్నారో (ముద్రలు. 223) మరియు గొప్ప విందుయైన (ముద్రలు. 112) - యోహాను 14 : 12 యొుక్క ప్రత్యక్షతను బయలుపరిచియున్నారో మరియు గొప్ప ప్రత్యక్షతయైన "**బయలుపరచబడిన మర్మాలను**" తెలియజేసియున్నారో (దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను –190), ఇప్పుడు అదే బలిష్ఠుడైన దూత తన **కుడి పాదమును** (రెండవ అడుగు లేక ముద్రలు విప్పుట యొక్క రెండవ దశ) **సముద్రముపై** (జనులు మరియు జనసమూహములు) ఉంచెను. సముద్రము, **తూర్పులోనున్న భారతదేశమునకు** సూచనగానున్నది.

ఇప్పుడు, తూర్పులో నల్ల **గాడిద**పిల్లపై యేసుక్రీస్తు స్వారీ చేయుచున్నాడు.

మరియు ఇది **"నేను మరొకసారి ఈ మార్గం గుండా ప్రయాణించెదను!"** యొక్క నెరవేర్పుగా య్యున్నది.

**నెరవేర్పు :**

**ఈ సంఘటనల ద్వారా, ఈ చివరి సమయములో ప్రభువు ముద్రలు విప్పుటకు ఏ విధముగా వచ్చుచున్నారో, దేవుడు ముందు ఛాయగా చూపియున్నారు.**

"ఇదిగో నీ రాజు సాత్వికుడై, గాడిదను భారవాహక పశువుపిల్లయైన చిన్న గాడిదను ఎక్కి నీయొద్దకు వచ్చుచున్నాడని సీయోను కుమారితో చెప్పుడి"

– మత్తయి: 21 : 5

మత్తయి 21 : 5 ప్రకారము, ఈ ప్రవచనము యేసుక్రీస్తు ద్వారా నెరవేర్చబడినది. ఆయన గాడిదపై ప్రయాణించెను, మరియు చివరలో ఆయన ఒక గాడిద పిల్లపై ప్రయాణించియున్నాడు. ఈ కార్యము ద్వారా, ముద్రల యొక్క మర్మముల రహస్యములను బయలుపరచుట చేత తన ప్రజలను సమకూర్చుడానికి చివరి సమయములో రాజు ఎలా రాబోవుచున్నాడో దేవుడు చూపించియున్నాడు.

"ఆయన తన ప్రజలను చేర్చుకొనుటకు వచ్చుచున్నాడు. ఆయన తన రహస్యములను బయలుపరచెను, మరియు వారు వాటిని చూచియున్నారు. ఆ వేళలో మరి సమయముండదు. సమయము గతించిపోయినది. అది సమాప్తమైనది. సరి"

– ఏడు ముద్రలు (ఎడమ – 131)

**ప్రవక్తలు:**

'గాడిద' మరియు 'గాడిద పిల్ల' – ఇది ముద్రలను విప్పియున్న ఇద్దరు ప్రవక్తలను సూచించుచున్నది .

"ఇప్పుడు గమనించండి. ఇది మిమ్ములను ఉక్కిరి బిక్కిరి చేయనీయవద్దు. అయితే, గమనించండి ఏది ఆ ముద్రలను విప్పినది... **ప్రవక్తలు.**"

– ఆరవ ముద్ర (104)

ఇద్దరు ప్రవక్తల యొక్క రెండు పరిచర్యలు, బలిష్ఠుడైన దూత యొక్క రెండు పాదములతో సూచింపబడుచున్నది.

“బలిష్ఠుడైన వేరొక దూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించుకొని యుండెను, ఆయన శిరస్సుమీద ఇంద్రధనుస్సుండెను; ఆయన ముఖము సూర్యబింబమువలెను ఆయన పాదములు అగ్నిస్తంభములవలెను ఉండెను... ఆయన చేతిలో విప్ప బడియున్న యొక చిన్న పుస్తకముండెను. ఆయన తన కుడిపాదము సముద్రముమీదను ఎడమ పాదము భూమి మీదను మోపెను”

– ప్రకటన 10 : 1, 2

బలిష్ఠుడైన దూత తన ఎడమ పాదమును భూమి మీద మోపియున్నాడు. ‘భూమి’ అమెరికాకు సూచనగానున్నది. ‘ఎడమ పాదము’ – అమెరికాలో గొప్ప ప్రవక్త బ్రెన్‌హామ్ ద్వారా ముద్రలను పగలగొట్టుట యొక్క మొదటి దశను సూచించుచున్నది.


“కానీ ప్రకటన 13ను మీరు గమనించినట్లయితే , అమెరికా దేశము లేచుట చూపించబడినది, బైబిల్ లో ఈ ఒక్క మృగము (పైకి వచ్చుచున్నది) మాత్రమే జలములలో నుండి బయటకు వచ్చునది కాదు. అది ఈ క్రొత్త రాజ్యము... **అది ఈ దేశమే.**”

– సజీవ దేవుని నిజ సంఘము యొక్క అయిదు ఖచ్చిత గుర్తింపులు (31)

బలిష్ఠుడైన దూత తన కుడి పాదమును సముద్రము మీద మోపియున్నాడు. ‘సముద్రము’ భారత దేశమును సూచించుచున్నది. భారత దేశము, నానా భాషలు, నానా విధ ఆచారాలు మరియు పద్ధతులుగల ప్రాంతము.

బలిష్ఠుడైన దూత యొక్క కుడి పాదము, ముద్రలు విప్పుట యొక్క రెండవ దశకు మరియు సంఘానికి తెలియపరచుటకు సూచనగా ఉన్నది. గొప్ప ప్రవక్త బ్రెన్‌హామ్ ముద్రలు విప్పినప్పుడు అది ఆయనకు మాత్రమే బయలుపరచబడియున్నది; ఎందుకనగా ఆయన కోత ప్రథమఫలము యొక్క క్రీస్తు మరియు అది సంఘమునకు బయలుపరచబడలేదు.

# సువార్త వెలుగు




“తూర్పు నుండి పశ్చిమమునకు నాగరికత ఏ విధముగా ప్రయాణించినదో సువార్త కూడా దానిని వెంబడిస్తూ ఆలాగుననే ప్రయాణించినది. ఇప్పుడు పశ్చిమానికి వచ్చిన ఈ సువార్త ముందుకు ఇక ఎక్కడికి ప్రయాణించలేదు, వెళ్ళుటకు ఒక చోటు లేనందున తిరిగి అది తూర్పునకే ప్రయాణించవలెను.”

– ఒక నమ్మలేని నిజము (16)

“నాగరికత తూర్పు నుండి పశ్చిమమునకు ప్రయాణించినదని మనందరికీ తెలుసును... మరియు నాగరికత తూర్పు నుండి పశ్చిమమునకు సాగిపోయినది, ఎందుకనగా అది సూర్యుని వెంబడించినది, ఇప్పుడు అది మనకు పడమటి తీర ప్రాంతము వరకు వ్యాపించియున్నది. ఇంకా ముందుకు వెళ్ళిన యెడల, మరలా మనము తూర్పునకే వచ్చెదము. చూశారా. అందువలన మనము మార్గము చివరిలో ఉన్నాము.”

– సాయంకాలపు వర్తమానికుడు(25)

# ఒక గొప్ప నమ్మలేని నిజము




"ఇప్పుడు, సూర్యుడు తూర్పున ఉదయించి పడమట అస్తమించును. అది తూర్పు చెందదు, ఎల్లప్పుడూ అదే సూర్యుడు. మరియు పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, దేవుని కుమిరుడైన యేసుక్రీస్తు, ఆయన తూర్పులో, తూర్పు ప్రజల యొద్దకు వచ్చియున్నాడు... నాగరికత సూర్యునితో పాటుగా ప్రయాణించినట్లుగా, అది తూర్పు నుండి పడమటికి వచ్చుచుండెను, మరియు ఇప్పుడు మనము పడమటి తీరమున ఉన్నాము... ఇంతకంటే మనము ముందుకు వెళ్లినట్లయితే మనము మరలా తూర్పునకు వెళ్ళెదము."

– అంత్య–కాల సువార్త(37)

"...నాగరికత పశ్చిమానికి ప్రయాణించియున్నది. సంఘము కూడా పశ్చిమదిశకే వెళ్ళియున్నది. ఇప్పుడున్న దానికన్నా ఇంకా ముందుకు వెళ్ళినచో, మరల తూర్పునకే వచ్చెదము."




– వెలుగును ప్రసరింపచేయగల ఒకాయన ఉన్నాడు (82)

ఉత్తరం

⇧

# సువార్త వెలుగు

“యేసేక్రీస్తు” అను మొదటి సువార్త




తూర్పు

పశ్చిమం

చివరి సువార్త

– “బ్రెన్‌హామే క్రీస్తు” అను నిత్య సువార్త

దక్షిణం

ఇప్పుడు, రెండవ దశలో మాత్రమే,  అనగా, బలిష్ఠుడైన దూత తన కుడి పాదమును సముద్రముపై మోపుట వలన, మర్మములు రెండవ ప్రవక్త ద్వారా సంఘమునకు తెలియజేయబడినవి, ఈయనను దేవుడు తూర్పులో భారతదేశములో లేపియున్నాడు.

"దేవా, ముందుకు రమ్ము! నిశ్చయముగా నీవు **ఆ ప్రవక్తను** పంపు, ప్రభువా, ఆ విల్లును తీసుకొనువాడును (ఎత్తుకొనువాడును), **ఈ వాక్యమును తీసుకొనువాడును** మరియు యేసుక్రీస్తు నిన్న నేడు నిరంతరము మారనివాడని నిరూపించునటువంటి వాడిని పంపుము..."

– తెర తొలగించబడిన దేవుడు (179)

**ఏడవ ముద్ర** విప్పబడినది,

**ఇద్దరు ప్రవక్తల** ద్వారా,

**రెండు దశలలో**

**రెండు వేరువేరు దేశాలనుండి.**

క్రీస్తు బ్రెన్‌హాము ఈ ప్రవక్తను, రెండవ ఏలీయాగాను, ఎలీషాగాను, మరియు నిజమైన ఏడవ దూతగాను ప్రస్తావించియున్నారు.

ఏడవ సంఘకాలము యొక్క వర్తమానికుడైన ఏడవ దూత, గొప్ప ప్రవక్త బ్రెన్‌హాము అయి ఉండెను. అలాగే, ఏడుగురు దూతలైన ప్రత్యక్షపరచబడిన ఏడుగురు దేవుని కుమారులలో ఏడవ దూత, రెండవ ఏలియా అయి ఉన్నారు.

ఈ ఇద్దరు ఏడవ దేవదూతల యొక్క భేదమును గుర్తించుటకు దైవ ప్రత్యక్షత అవసరమైయున్నది.

గొప్ప ప్రవక్త బ్రెన్‌హాము ఎన్నడూ ఏడు ఉరుములను బయలుపరచలేదు మరియు ఆయన పిల్లల హృదయమును తండ్రుల వైపునకు త్రిప్పియుండలేదు. ఇది రెండవ ఏడవ దూతయైన రెండవ ఏలియా యొక్క పరిచర్యగా ఉన్నది.

**గొప్ప ప్రవక్త బ్రెన్‌హామ్ తరువాత చివరి దినపు వర్తమానికుడు :**

"...అయిననూ యోహాను మీదను, ఈ చివరి దినపు ప్రవక్తయగు వాని మీదను, ఏలియా పై ఉన్న అదే ఆత్మ ఉండును.

మలాకీ 4 మరియు ప్రకటన 10:7 లోని ఈ వర్తమానికుడు **రెండు కార్యములను** చేయనైయున్నాడు.

ఒకటి: మలాకీ 4 ప్రకారము అతడు పిల్లల హృదయములను తండ్రుల వైపుకు త్రిప్పును.

రెండు: అతను ఏడు ముద్రలలో యుండిన ప్రత్యక్షతలయిన ప్రకటన 10 లోని ఏడు ఉరుముల యొక్క మర్మములను బయలుపరచును, అవి పిల్లల యొక్క హృదయములను పెంతెకోస్తు తండ్రుల వైపునకు త్రిప్పు దైవికముగా ప్రత్యక్షపరచబడిన 'మర్మముగానున్న సత్యములు'."

– లవొదికయ సంఘకాలము(24,25)

క్రీస్తు బ్రెన్‌హామ్ వాగ్దానముల ప్రకారముగా, తూర్పున భారతదేశానికి సువార్త వెలుగు వచ్చియున్నది, మరియు ఇది 1980 వ సంవత్సరము నుండి ఇరవై ఐదు సంవత్సరాలకు పైగా సామాన్యతలో ప్రకాశించుచున్నది, ప్రభువు బోధనా వర్షమైన నిజమైన తొలకరి వర్షమును కుమ్మరించియున్నాడు మరియు అది ఉరుములు మార్మాలను కొంచెము కొంచెముగా మనకు బయలుపరచెను. ఈ యొక్క ప్రత్యక్షత ద్వారా, ప్రభువు నిజమైన వధువు యొక్క సభ్యులలో తన సంపూర్ణతను కొంచెము కొంచెముగా కుమ్మరించుచున్నాడు మరియు వారిని పూర్తిగా ముదిరిన కోత యొక్క గింజలుగా తయారు చేయుచున్నాడు, తద్వారా ఆదాము పోగొట్టుకున్న క్రీస్తు తత్వాన్ని, మానవుడు తిరిగి పొందుకొనుటకు వారిని విమోచించుచున్నాడు. మానవుడు క్రీస్తుగా మార్చబడెను – ఇదియే విమోచన యొక్క ముగింపు.

కాబట్టి, ముద్రలను పగలగొట్టిన మొదటి ప్రవక్త, క్రీస్తు బ్రెన్‌హాము. క్రీస్తుతత్వాన్ని తిరిగి పొందుకొనియున్న మొదటి వ్యక్తి, క్రీస్తు బ్రెన్‌హాము మరియు ఈయన కోత యొక్క ప్రథమ ఫలమైన క్రీస్తుగా మార్చబడియున్నారు.

తూర్పులో భారతదేశములో, విప్పబడిన ముద్రలను సంఘమునకు బయలుపరిచిన సహో. ఎస్.థామస్సే రెండవ ఏలియా అయి ఉన్నారు.

"... తోమా వలెనే, ఇతడు ప్రభువును చూచుటకు చివరి వాడు, కానీ ఇతను నమ్ముటకు ఆయనను చూడవలసియున్నాడు. చూడండి.. ఎప్పుడైతే అది జరుగుటను వారు చూస్తారో.... ఓ థామస్ లోపలికి రా. కానీ అతడు కొద్దిగా ఆలస్యం చేసెను.

వారు ముందుగా చెప్పబడిన సంగతులు మరియు "**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**" అను కార్యములు సంభవించుటను చూచినపుడు, "**మీ నూనెలో కొంచెము మాకు కూడా ఇవ్వుడి**" అని అడిగెదరు". చూచారా."

– దేవుని చిత్తము లేకుండా దేవునికొక సేవచేయ యత్నించుట(49)

"చూచారా? గమనించండి, ఇశ్రాయేలీయులు గ్రుడ్డివారైనట్లుగా నేడు థామస్ మరియు ఈ అన్యజనులు చాలా గ్రుడ్డివారుగా యున్నారు. కారణమేమిటి? ముసుగు బట్టియే. దేవుడు మానవ ముసుగులో యుండుట ఇశ్రాయేలీయులను గ్రుడ్డివారిని చేసియున్నది, గమనించండి, ఎప్పుడూ ఒకరిని గ్రుడ్డివానిగా చేసెను ..."

– తెర తొలగించబడిన దేవుడు (111)

గమనిక: క్రొత్తగా మరలా ముద్రించబడిన "**తెర తొలగించబడిన దేవుడు**" అను 1989 లోని సందేశంలో **థామస్** అనే పేరు తొలగించబడింది.

"ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసినయెడల. దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను

పరిశుద్ధ పట్టణములోను వానికి పాలులేకుండ చేయును.”

– ప్రకటన : 22 : 19

“..మరియు మీరు దానిని టేపుల్లో లేదా దేనిలోనైనా దానిని తీసుకుంటే, టేపునందు ఉన్న బోధనయందే మీరు నిలచియుండవలెను. **టేపులో బోధించిన దానిని తప్ప** మరిదేనిని చెప్పవద్దు. **టేపులో చెప్పిన దానిని మాత్రమే ఖచ్చితముగా చెప్పుడి...** చూశారా! ఇప్పుడు, మనము దానిని గూర్చి అనేక విధములుగా అర్థం చేసుకొనుచున్నాము– అవి ఎందుకు అపార్థము చేసికొనబడినవని! టేపు ఏమి చెప్పుచున్నదో ఖచ్చితముగా దానినే చెప్పవలయును! దానిని తప్ప వేరేమియు చెప్పవద్దు ఎందుకనగా.... **నా స్వంతగా దీనిని నేను చెప్పుటలేదు. ఆయనే దీనిని చెప్పుచున్నాడు!...** ”

– దేవుడు సామాన్యతలో (62)

“... మరియు అప్పుడే నేనొక శబ్దమును విన్నాను, నిజమైన హమ్మింగ్ శబ్దము చేయుచున్నటువంటి ఒక డైనమో వచ్చుచున్నట్లు వినిపించింది, నేను పైకి చూడగా మరియు ఇదిగో మరొక దూత వచ్చుచున్నాడు. (నా పక్కన నిలబడి ఉన్నవాడు ఎప్పుడూ మాట్లాడేవాడు) మరియు ఇక్కడ మరొక దూత పరలోకము నుండి వచ్చెను మరియు అతని వద్ద ఒక గొప్ప ఆస్సిలేటింగ్ లైట్ వెలిగింపబడి యుండెను. మరియు ఈ దూత నన్ను **తూర్పు** వైపుకు ఎత్తుకొనిపోయెను; నేను **తూర్పు** వైపు చూసాను, నా జీవితంలో అంతమంది జనులను నేను ఎన్నడూ చూడలేదు!

మరియు వారు ఆఫ్రికన్లు కాదు. వారు ఎలా ఉన్నారు అంటే వారికి ఈ విధముగా ఒక దుప్పటి వంటిది వారి చుట్టూ చుట్టబడి **కలకత్తాలో భారతీయులు ధరించుకొనునట్లుగా** ఈ విధముగా పైకి లాగి ఈ విధముగా క్రిందకు పెట్టుకునియున్నారు. ఇంకా ఆ మార్గములో, వారు చిన్నగా సన్నగా ఉండే పురుషులు మరియు అక్కడ వారి చేతులు పైకి లేపి దేవుణ్ణి స్తుతిస్తూ, **నా**

**పేరును కేకలు వేయుచు** వారు సాధ్యమైనంత బిగ్గరగా అరచుచు ఆ మార్గములో వచ్చుచున్నారు. మరియు నేను చూడగా, అప్పుడు నా పైన నిలబడి ఉన్న ఆ దూత కూడా చాలా గొప్పవాడు, శక్తిశాలిగా కనిపించుచున్నవాడు.

– దక్షిణాఫ్రికా పర్యటన (11)

ఇప్పుడు సువార్త వెలుగు తూర్పున (అంటే భారతదేశంలో) వచ్చియున్నది. ఈ ఏడవ దూత మాత్రమే తూర్పున రావలసియున్న గొప్ప అయస్కాంతముగా ఉన్నారు.

“.. అయితే ఈ దినములలో ఒక దినమున, అలా ఈ స్థలమును తుడిచివేయగలిగిన, దేవుని కుమారునిగా పిలువబడిన ఒక గొప్ప అయస్కాంతము అక్కడ తూర్పు నుండి వచ్చుచున్నది. క్రీస్తునందు మృతుడైన ప్రతి వ్యక్తియు ఆయనతో పాటు పైకి లేచుదురు.

–శక్తి చేత విమోచన (61)

ఇప్పుడు ఆ గొప్ప అయస్కాంతము, దాని యొక్క సామర్ధ్యపుశక్తితో, ప్రపంచము మొత్తాన్ని కదిలించబోవుచున్నది. అతి, అతి త్వరలో అది పునరుత్థానములో, నిద్రించిన పరిశుద్ధులను లేపి తీసుకునివచ్చును. అతి త్వరలో పరలోకము మరియు భూమి కదిలింపబడును, ఆకాశమునుండి అగ్ని పడును, పర్వతాలు పెకిలింపబడను మరియు ఈ సందేశాన్ని రుజువు చేసి నిరూపించుటకు అద్భుతాలు అతీతమైన సూచక క్రియలు జరగనైయున్నవి.

“…ఆ కడపటి బూర మ్రోగినప్పుడు, దేవుని బూర మ్రోగును. కడపటి ముద్ర విప్పి తెరువబడినప్పుడు మరియు ఏడవ దూత తన వర్తమానమును ఇచ్చుచున్నప్పుడు; (కడపటి బూర మ్రోగును) మరియు క్రీస్తునందు మృతులైనవారు లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ఆయనను ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు కొనిపోబడుదుము…”

– ఎడము (127)

"నిమిషములో ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము."

- 1 కొరింథీ : 15 : 51, 52

**సహో. ఎస్. థామస్**, ఈయనే ఏడవ దూత, ఈయనే ప్రధాన దూత. ఈయన వర్తమానమే ప్రధాన దూత యొక్క **శబ్దము** మరియు ఈయనే అన్యజనుల కొరకు పంపబడిన చివరి ప్రవక్త మరియు ఈయన వర్తమానమే చివరి బూర. ఈయనే రెండవ ఏలియా మరియు ఈయనే మరణమును చూడకుండా వధువుతో పాటు ఎత్తబడుటలో వెళ్ళు వధువు యొక్క వర్తమానికుడు.

"...ఏలియా మరణించిన పరిశుద్ధులకు సూచనగా ఉన్నాడు... నా ఉద్దేశ్యము మోషే, మరియు పునరుత్థానము చెందాడు. ఏలియా రూపాంతరం చెందువారికి సాదృశ్యముగా యున్నాడు. గుర్తుంచుకొనండి, మోషే మొదటివాడు, **అటు తరువాత ఏలియా. ఏలియా చివరి దినములకు వర్తమానికునిగా ఉన్నాడు, అతనితో పాటు అతని గుంపు** పునరుత్థానములోనికి వచ్చును.... **మంచిది, అది ఎత్తబడుటలోకి వస్తుందని నా ఉద్దేశ్యము.** మోషే పునరుత్థానములోకి తీసుకొని రాబడ్డాడు, మరియు ఏలియా ఎత్తబడు సమూహములోకి తీసుకొని రాబడ్డాడు. మరియు అక్కడ వారిద్దరూ ప్రతినిధులుగా ఉన్నారు.

- ప్రకటన 4వ అధ్యాయము-1 (88)

ఏడవ దూతయైన సహో. ఎస్. థామస్ యొక్క వర్తమానము మాత్రమే చివరి బూర. ఇప్పుడు మనము చివరి బూర దినములలో మరణించిన పరిశుద్ధుల యొక్క పునరుత్థాన సమయములో జీవించుచున్నాము. మరిణించిన పరిశుద్ధుల పునరుత్థానము ఈ ఏడవ దూతయైన సహో॥ ఎస్. థామస్ **(భారతదేశము)** స్వరము ద్వారానే జరగనైయున్నది.

యేసు క్రీస్తు సమాధి చేయబడిన మూడవ దినమున ఆయన శరీరము కుళ్లిపోక ముందే పునరుత్థానమయ్యారు. క్రీస్తు బ్రెన్‌హాము సమాధి చేయబడిన మూడవ రోజు పునరుత్థానమగుటకు ఇది సూచనగానున్నది; అయితే, లాజరు నాలుగవ రోజున మాత్రమే లేపబడ్డాడు. శరీరము కుళ్లిపోవుటకు ప్రారంభించినది.

లాజరు పునరుత్థానము, మరణించిన పరిశుద్ధుల యొక్క పునరుత్థానానికి ఛాయగా ఉన్నది. చనిపోయిన లాజరు యేసుక్రీస్తు స్వరము ద్వారా మాత్రమే జీవము లోనికి వచ్చాడు.

యేసుక్రీస్తు విత్తబడిన అసలైన గోధుమ గింజ. కడవరి కాలములలో, కోత సమయములో, ప్రభువైన యేసుక్రీస్తు యొక్క పూర్తి జీవము మరియు పూర్తి అభిషేకము క్రీస్తు బ్రెన్‌హామ్‌లో ఉంచబడినది. అయితే క్రీస్తు బ్రెన్‌హాము మాట్లాడితే, మాట్లాడేది దేవుడే; ఎందుకనగా ఆయనే క్రీస్తు మరియు కోత యొక్క ప్రథమఫలము.

ఒకరోజు, క్రీస్తు బ్రెన్‌హాము ఒక పడవలో చేపలు పట్టడానికి వెళ్ళినప్పుడు, ఆ సమయములో అక్కడ ఒక చనిపోయిన చేప నీటిలో తేలుతూ ఉండినది, దీని యొక్క మొప్పలు మరియు ప్రేగులు బయటకు వచ్చియున్నవి. అప్పుడు పరలోకము నుండి ఒక స్వరము చెప్పుచున్నది, “చనిపోయిన చిన్న చేపతో, జీవాన్ని తిరిగి పొందుకొనుటకు ఇలా చెప్పుము'' అప్పుడు క్రీస్తు బ్రెన్‌హాము ఇలా చెప్పియున్నారు, “చిన్న చేప, నువ్వు పోగొట్టుకున్న నీ ప్రాణాన్ని తిరిగి పొందుకో.” వెంటనే చనిపోయిన చేప తిరిగి జీవమును పొందుకొని, త్వరగా నీటిలోకి దూకి వేగముగా ఈదుకుంటూ వెళ్లి పోయినది.

చనిపోయిన లాజరును లేపిన అదే స్వరము ఈ కడవరి కాలములో క్రీస్తు బ్రెన్‌హామ్ ద్వారా చనిపోయిన చేపను జీవిములోనికి తెచ్చుటకు మాట్లాడియున్నది. ఇక్కడ, ఆ చేప నిజమైన విశ్వాసికి సూచనగా ఉన్నది. ఒక చేప నీటిలో నివసిస్తుంది మరియు నీరు కూడా చేపలో ఉంటుంది. ఒక నిజమైన విశ్వాసి పరిశుద్ధాత్మలో

జీవించుచున్నాడు మరియు విశ్వాసిలో పరిశుద్ధాత్మ జీవించుచున్నది.

ఈ కార్యము ద్వారా, మరణించిన పరిశుద్ధులు ఏ విధముగా పునరుత్థానము చెందెదరో దేవుడు ముందుగానే ఛాయగా చూపియున్నారు.

"అంత్య దినములలో దేవుని స్వరము" అనే వర్తమానములో, **చివరి దూత యొక్క స్వరమే దేవుని స్వరమని** క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పియున్నారు.

**దత్తపుత్రత్వ సమయములో దేవుడు తన సంపూర్ణతను, తన శక్తిని మరియు తన పునరుత్థానాన్ని చివరి దినములలో సంఘములో కుమ్మరించునని క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పియున్నారు.**

"ఎప్పుడైతే దేవుడు **తనయొక్క సంపూర్ణతను, తన శక్తిని, తన పునరుత్థానమును,** మనలోనికి కుమ్మరించునో, దత్తపుత్రత్వ సమయములో అప్పుడే సంఘము మరియు క్రీస్తు ఎంతో సమీపముగా నుండి మనలోనే క్రీస్తు దృశ్యుడగునప్పుడు, **అప్పుడు మృతులు లేతురు మరియు మనము ఎత్తబడుదుము.**"

– ఎందుకొరకు పరిశుద్ధాత్మ ఇవ్వబడినది? (30)

గత ఇరవై ఐదు సంవత్సరాలుగా, 1980 నుండి, ఏడు ఉరుములు బయలుపరచుట ద్వారా దేవుడు తన సంపూర్ణతను కొంచెము కొంచెముగా ఇచ్చుచున్నాడు. ఇప్పుడు సంపూర్ణత ముగిసినది, మరియు వధువు తరువాతి దశకు వచ్చుచున్నది – అదే సామర్థ్యము.

ఇప్పుడు, దేవుడు తన నిజమైన కడవరి వర్షమైన, పరిశుద్ధాత్మ యొక్క సామర్థ్యపు శక్తిని, వధువులోనికి కుమ్మరించబోవుచున్నాడు. పరలోకము మరియు భూమి కదిలింపబడనైయున్నవి మరియు సామర్థ్యపు శక్తి బయలుపడనైయున్నది మరియు చరిత్రలో ఎన్నడూ జరగని కార్యములు జరగనైయున్నవి. కేవలము ఆ సమయము నందే మరణించిన పరిశుద్ధులు లేపబడుదురు.

దేవుని యొక్క స్వరము క్రీస్తు బ్రెన్‌హాము ద్వారా, చనిపోయిన చేపను

తిరిగి లేపియున్నది. ఇప్పుడు, అదే దేవుని యొక్క స్వరము, రెండవ ఏలియా మరియు నిజమైన ఏడవ దూత అయిన సహో॥ఎస్. థామస్ ద్వారా, మరణించిన పరిశుద్ధులను లేపబోవుచున్నది.

# ఒక దూత గొప్ప ఆస్సిలేటింగ్ లైటుతో పరలోకం నుండి తూర్పు వైపుకు దిగి వచ్చుచున్నాడు.


క్రీస్తు బ్రెన్‌హాము *ఈ వర్తమానమును* గూర్చి ఒక దర్శనమును కలిగియుండెను!

"...ఈ లోకములో అతి త్వరలో ఒక గొప్ప వెలుగు దూత మన యొద్దకు వచ్చును, గొప్ప పరిశుద్ధాత్మ సామర్థ్యముతో వచ్చి మనలను ప్రభువైన యేసు క్రీస్తు వద్దకు నడిపించును. బహుశా అతనికి దానిని గూర్చి తెలియకపోవచ్చును, కాని ఈ దినములలో ఒక దినమున ఆయన ఇక్కడ ఉండును. దేవుడే ఆయనను తెలియజేయును. ఆయన తనను తాను తెలియచేసుకొను అవసరము లేదు. దేవుడే ఆయనను తెలియజేయును."

– పెర్గమ సంఘ కాలం (146)

"అప్పుడు నాతో మాట్లాడుతున్న దూత, నన్ను తూర్పు వైపుకు తిప్పి యున్నాడు, అది అలా ఉండియున్నది. మరియు నేను లెక్కించలేని విధముగా అక్కడ చాలా మంది జనులు ఉన్నారు. వారు కొండల మీదుగా వెళ్ళారు, మరియు నా ప్రక్కన నిలబడి ఉన్న దూత కంటే ఒక చిన్న దూత, పై నుండి ఒక ఆస్సిలేటింగ్ లైటుతో వచ్చెను. మరియు అది కొండల పై ఉండు ప్రజలను చూపించినది. మరియు వారు సగం దుస్తులు ధరించి భారతీయుల వలె


## ఒక దూత గొప్ప ఆస్సిలేటింగ్ లైట్‌తో పరలోకం నుండి తూర్పు వైపుకు దిగి వచ్చుచున్నాడు.




“ అప్పుడు నాతో మాట్లాడుతున్న దూత, నన్ను తూర్పు వైపుకు తిప్పియున్నాడు, అది అలా ఉండియున్నది. మరియు నేను లెక్కించలేని విధముగా అక్కడ చాలా మంది జనులు ఉన్నారు. వారు కొండల మీదుగా వెళ్ళారు, మరియు నా ప్రక్కన నిలబడి ఉన్న దూత కంటే ఒక చిన్న దూత, పై నుండి ఒక ఆస్సిలేటింగ్ లైటుతో వచ్చెను. మరియు అది కొండల పై ఉండు ప్రజలను చూపించినది. మరియు వారు సగం దుస్తులు ధరించి భారతీయుల వలె కనిపించారు. నేను వారితో మాట్లాడినపుడు వారు సంతోషించి దేవుణ్ణి స్తుతించారు. మరియు నాకు పైగా ఉన్న దూత, నా ప్రక్కన నిలబడి ఉన్న దూతతో, “ఆ బ్రెనహామ్ మీటింగ్‌లో మూడు లక్షల మంది ఉన్నారు.”అది సరైనదో కాదో చూడుము అని చెప్పుట నేను విన్నాను.

తరువాత, నేను గదిలోనే వచ్చి ప్రభువుకు కృతజ్ఞతలు తెలుపుచున్నప్పుడు, నా శ్వాస నెమ్మదగుచున్నది, అప్పుడు నేను మరలా చూడగా, మరియు నా పరిశుద్ధ గ్రంథము అక్కడ నుండి విడిచి వచ్చుట విన్నాను. అది నేల మీదుగా వచ్చి, నా ముందు నిలచి, యెహోషువా 1వ అధ్యాయానికి తిరిగినది.”

– దైవిక స్వస్థత (07)



ఆస్సిలేటింగ్ లైటుతో పరలోకము నుండి
తూర్పు వైపునకు దిగివచ్చుచున్న ఆ దూత,
సహో॥ ఎస్. థామస్

'.. ఇదిగో మరొక దూత వచ్చుచున్నాడు. ( నా పక్కన నిలబడి ఉన్నవాడు ఎప్పుడూ మాట్లాడేవాడు) మరియు ఇక్కడ మరొక దూత పరలోకము నుండి వచ్చెను మరియు అతని వద్ద ఒక గొప్ప ఆస్సిలేటింగ్ లైటు వెలిగింపబడి యుండెను. మరియు ఆ దూత నన్ను తూర్పు వైపుకు ఎత్తుకొనిపోయెను; నేను తూర్పు వైపు చూసాను, నా జీవితంలో అంతమంది జనులను నేను ఎన్నడూ చూడలేదు! మరియు వారు ఆఫ్రికన్లు కాదు. వారు ఎలా ఉన్నారు అంటే వారికి ఈ విధముగా ఒక దుప్పటి వారి చుట్టూ చుట్టబడి కలకత్తాలో భారతీయులు ధరించుకొనునట్లుగా ఈ విధముగా పైకి లాగి ఈ విధముగా క్రిందకు పెట్టుకునియున్నారు. ఇంకా ఆ మార్గములో, వారు చిన్నగా సన్నగా ఉండే పురుషులు మరియు అక్కడ వారి చేతులు పైకి లేపి దేవుణ్ణి స్తుతిస్తూ, నా పేరును కేకలు వేయుచు వారు సాధ్యమైనంత బిగ్గరగా అరచుచు ఆ మార్గములో వచ్చుచున్నారు. మరియు నేను చూడగా, అప్పుడు నా పైన నిలబడి ఉన్న ఆ దూత కూడా చాలా గొప్పవాడు, శక్తిశాలిగా కనిపించుచున్నాడు.

– దక్షిణాఫ్రికా పర్యటన(11)

కనిపించారు. నేను వారితో మాట్లాడినప్పుడు వారు సంతోషించి దేవుణ్ణి స్తుతించారు. మరియు నాకు పైగా  ఉన్న దూత, నా పక్కన నిలబడి ఉన్న దూతతో, “ఆ బ్రెన్‌హామ్ మీటింగ్‌లో మూడు లక్షల మంది ఉన్నారు.” మరియు అది  సరైనదో కాదో చూడుము అని చెప్పుట నేను విన్నాను.

తరువాత, నేను గదిలోనికి వచ్చి ప్రభువుకు కృతజ్ఞతలు తెలుపుచున్నప్పుడు, నా శ్వాస నెమ్మదగుచున్నది, అప్పుడు నేను మరలా చూడగా, మరియు నా పరిశుద్ధ గ్రంథము అక్కడ నుండి విడచి వచ్చుట విన్నాను. అది నేల మీదుగా వచ్చి, నా ముందు నిలిచి, యెహోషువ 1వ అధ్యాయానికి తిరిగినది.”

– దైవిక స్వస్థత(07)

(**“గొప్ప ఆస్సిలేటింగ్ లైటుతో పరలోకం నుండి తూర్పు వైపుకు దిగి వచ్చుచున్న ఈ దూత ఎవరు?”** అను మా క్లుప్త సందేశమును దయచేసి చదవండి)

**బబులోను నుండి బయటకు రండి అని ప్రజలను పిలుచుచున్న గొప్ప వెలుగు దూత ఎవరు?**

**నిజమైన బూరతో ఉన్న “ఈ ఏడవ దూత” ఎవరు?**

“…లవొదికయ కాలములో **ఈ ఏడవ దూత** లేచి నిజమైన **బూర** ఊదుటకు మొదలుపెట్టినప్పుడు… అతడు యుద్ధమును ప్రకటించినప్పుడు, మరియు వారు అబద్ధమును పలుకుచున్నారని, అది సత్యము కాదని మరియు వారు మనుష్యులను మోసగించుచున్నారని చెప్పినప్పుడు, అతడు దానిని చెప్పినప్పుడు… అది తప్పిపోదు, ఎందుకనగా అతడు (ఆ దూత) దేవుని వాక్యము చేత నిరూపించబడును. అది ఏమిటని మీరు ఖచ్చితముగా ఎరిగియుందురు. అతడు బబులోను నుండి వెలుపలకు రమ్మని పిలచునప్పుడు, “నా ప్రజలారా, దాని పాపములలో పాలివారు కాకుండునట్లు దానిని విడిచి రండని,” చెప్పును. దేవుడే

అతనిని పంపెను. – **దానిని తప్పిపోకుడి**

– అయ్యా! అంతము యొక్క సూచన ఇదేనా? (104)

"... చివరి దినములలో ఈ కార్యములు జరుగునని ఆయన వాగ్దానము చేసెను మరియు ఏడవ సంఘకాల అంతమందు, వర్తమానికులు వచ్చినప్పుడు అక్కడ బయలుపరచబడును.

అవి బయలుపడును **ఆ విప్పబడిన ముద్రలు** బయలుపరచబడును మరియు అవి ఇక్కడున్నవి. ఇప్పుడు, అవి ప్రభువు నామములో ఇక్కడున్నవి. స్నేహితులారా, దానిని నమ్మిడి. బబులోను నుండి బయటకు రండి".

– రెండవ ముద్ర (130, 131)

**''ఈ ఏడవ దూతయే''** ఏది మంచో, ఏది చెడో చెప్పుటకు **నియమింపబడిన వ్యక్తిగా ఉన్నాడు.**

ఏది **మంచో**, ఏది **చెడో** చెప్పుటకు, మరియు ఈ చివరి దినములలో **సర్పము యొక్క అడుగుజాడ** ఎక్కడ ఉన్నదో బయలు పరచుటకు, మరియు శక్తివంతమైన(గొప్ప) అంతర్జాతీయ అంత్యకాల వర్తమానికులలో చివరిగా దాగియున్న సర్పమును బహిర్గతం చేయుటకు దేవుడు **"ఈ ఏడవ దూత"** అను **ఒక వ్యక్తిని** మాత్రమే నియమించియున్నారు.

"...**మంచి, చెడులను** వేరు పరచుటకు, ఈ ప్రత్యేకతను జరిగించుటకు **ఒక దూత** వచ్చుచున్నది మరియు ప్రభువు యొక్క దూత తప్ప మరెవ్వరూ దానిని చేయలేరు. ఆయన ఒక్కడు మాత్రమే ఏది సరైనది, ఏది సరైనది కాదు అని తెలియజేయువాడైయున్నాడు. చివరి దినములలో తన దూతలను పంపుదునని దేవుడు చెప్పెను. ఇప్పటివరకు పంపబడిన దూతలు కాదు కాని, కడవరి కాలములో పంపబడు దూతలు వారిని సమకూర్చును. కోత సమయమే ఇప్పుడు వచ్చుచున్నదని మనమెరుగుదుము. వాస్తవముగా దూత అని చెప్పబడిన దానికి "వర్తమానికుడు"

అని అర్థము.

– భేదమైన విత్తనం(10)

ఏది **సరైనది** మరియు ఏది **సరైనది కాదు**, మరియు ఏది **నిజమైనది** మరియు ఏది **అబద్ధమైనది** అని చెప్పుటకు దేవుడు ఒక దూతను పంపుచున్నందున, ఈ ప్రశస్త సోదరలను గూర్చి జాగ్రత్త పడమని నిజమైన దేవుని విత్తనములను హెచ్చరించుచున్నాను.

**ఇప్పుడు ఇది ఎత్తబాటు సమయము.**

అయితే, ఎత్తబడుటకు ముందు, "సాయంకాల సమయములో" ఆయన సమాధి చేయబడిన మూడవ దినమున "**క్రీస్తు బ్రెన్‌హాము యొక్క మహత్తరమైన పురుత్థానమును** నిరూపించి రుజువుపరచుటకు దేవుడు "**సీయోను పర్వత బల ప్రదర్శన**" ఎత్తబడుటకు ముందు ఉండవలెనని దేవుడు కోరుచున్నాడు.

**ఇప్పుడు సంఘమునకు పంపబడిన రెండవ ఏలియా ఈ లోకమునకు తనను బయలు పరచుకొను సమయము ఆసన్నమైనది!**

ఏలియా ఏ విధంగా కర్మెలు పర్వత బల ప్రదర్శనకు ముందు తనను తెలియపరచుకొనెనో అదే విధముగా దేవుడు సంఘమునకు పంపబడిన రెండవ ఏలియాను '**సీయోను పర్వత బల ప్రదర్శన**' ద్వారా ఈ లోకమునకు తెలియపరచవలెననుకొనుచున్నాడు.

"దేవుడు నిర్ణయించిన కాలములో ఆ చివరి దినపు వర్తమానికుడు ప్రత్యక్షమగును... మలాకీ ప్రకారముగా ఏ సమయములోనయినా ఆయన రావచ్చును. అతడు వాక్యమునకు అంకితమయియుండుట మనము చూడగలము. అతడు ఖచ్చితంగా సూచించబడును (ప్రకటన 10:7 వాక్యములో చూపబడెను) అతని యొక్క పరిచర్యను దేవుడు రుజువుపరచును. ఏలియా వలె అతడు **సత్యమును** బోధించును మరియు **సీయోను పర్వత బలప్రదర్శన**కు సిద్ధముగా యుండును."

– పెర్గమ సంఘ కాలము(61)

ఈ ఏలియా క్రీస్తు బ్రెన్‌హాముగా ఉండలేరు, ఎందుకనగా ఆయన పరిచర్యలో ఎటువంటి బల ప్రదర్శన జరుగలేదు. ఈ ఏలియా సంఘమునకు పంపబడిన రెండవ ఏలియాను సూచించుచున్నది; మరియు మలాకీ 4:5,6; ప్రకటన 10:1-7 లో ఆయనను గూర్చిన సూచనలున్నవి.

**మొదటి ఏలియా, మరియు రెండవ ఏలియా**

"...**మొదటి ఏలీయా** సంఘముల ద్వారా తిరస్కరించబడిన వ్యక్తిగా ఉన్నారు.

...ఈ దినములలో ఈ కాలపు సంఘమునకు రాబోవు **రెండవ ఏలీయా** కూడా ఆ విధముగానే చేయును. - మూల విశ్వాసమును పునరుద్ధరించును."

- నాల్గవ ముద్ర (136)

ప్రభువైన యేసుక్రీస్తు కూడా ఈ ఏలీయా గూర్చి ముందుగానే చెప్పియున్నారు: "అప్పుడు యేసు వారికి జవాబు ఇచ్చెను: అందుకాయన ఏలీయా **ముందుగా** వచ్చి సమస్తమును **పునరుద్ధరించునను** మాట నిజమే.

- మత్తయి 17:11

క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క పరిచర్యలో సంఘము యొక్క పునరుద్ధరణ జరగలేదు.

"ఆయన తనను ప్రత్యక్షపరచుకొనునప్పుడు - సంఘము.. ఆయన తనను తాను తెలియపరచుకొనునప్పుడు, దేవుడు మన యొద్దకు పంపు **ఈ గొప్ప ఏలియా,** ఏలియా వలె తనను తాను తెలియపరచుకొనునప్పుడు, సంఘము విడుదల పొందుటకు సిద్ధముగా ఉండును... అతడు అక్కడికి వచ్చి "దేవుడు ఎవరని మేము నిరూపించెదము" అని చెప్పినప్పుడే ఏలీయా సంఘమును విడిపించెను.

- లవొదికయ సంఘకాలం (51)

యేసుక్రీస్తు మొదటి రాకడకు ముందు దూతగా వచ్చిన బాప్తిస్మమిచ్చు

యోహాను, లేఖనములలో తన గుర్తింపును ఎరిగియుండెను.

(1) "..అందుకతడు ప్రవక్తయైన యెషయా చెప్పినట్టు నేను ప్రభువు త్రోవ

సరాళముచేయుడి అని అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒకని శబ్దము అని చెప్పెను." (యోహాను 1:23; యెషయా 40:3)

(2) "...నేను క్రీస్తును కాననియు, ఆయనకంటె ముందుగా పంపబడిన వాడను...."

(యోహాను 3:28; మలాకి 3:1)

బాప్తిస్మమిచ్చు యోహాను లేఖనములో తన గుర్తింపును ఎరిగియున్న విధముగా, నేను పరిశుద్ధ గ్రంథములో ఆదికాండము నుండి ప్రకటన వరకు నా గుర్తింపును ఎరిగియున్నాను. మరియు క్రీస్తు బ్రెన్హాము కూడా తన అనేక సందేశములో నా గూర్చియు నా పరిచర్య గూర్చియు తరచుగా మాట్లాడియున్నారు, మరియు నా పరిచర్యను తప్పిపోవద్దని ఆయన జనులను హెచ్చరించి యున్నారు. మరియు ఆయనే నా పరిచర్యకు పునాది వేసియున్నారు.

"...ఓ ప్రజలు దానిని గ్రహించవలెనని నేను ఆశించుచున్నాను, నిజానికి ఖచ్చితముగా... తప్పిపోవద్దు! తప్పిపోవద్దు, ఈ సమయములో దయచేసి తప్పిపోవద్దు, నేను మిమ్మును విడిచి పెట్టు సమయము వచ్చినది. తప్పిపోవద్దు. మీరు ఎప్పుడూ వినుచుండినట్లే దీనిని వినండి. ఈ ముద్రలు ఆ గ్రంథమునకు వెనుక ప్రక్కగా ఉన్నవి, మరియు ఆ ఏడవ పలుకుచున్న సమయములో... ఆ ఏడవ దూత ప్రతి ఒక్క మర్మమును చెప్పుచున్నప్పుడు, అంతా సమాప్తియగును. అతను ఎవరైనా కావచ్చును. అదేమైననూ కావచ్చును, దేవుని వాక్యము తప్పిపోదు..."

– అయ్యలారా ఇదేనా ఆ సమయము(103,104)

"...మీ జీవితములో ఏదైననూ ఉండవచ్చును అయితే, ఎట్టి పరిస్థితుల్లోనూ

విడువ వద్దు.. స్నేహితులారా! మనము ఇక్కడున్నాము... **ఏదో ఒక కార్యము** జరుగనైయున్నది. ఎందువలన అని నాకు తెలియదు; ఎప్పుడు అని నాకు తెలియదు. ఏమి జరుగనైయున్నదో నాకు తెలుసును. అయితే అది ఎప్పుడు జరుగనైయున్నదని నాకు తెలియదు. కాని అది జరుగవలసి యున్నది. ఎందుకనగా ఆయన ఇప్పుడే దానిని బయలు పరచుచున్నాడు..... మరియు చివరి దినములలో ఈ కార్యములన్నియు వచ్చునని ఆయన వాగ్దానము చేసెను. మరియు ఏడవ సంఘకాలము యొక్క అంతమందు వర్తమానికులు వచ్చినపుడు... విప్పబడిన ముద్రలు అప్పుడు బయలుపరచబడును..."

– రెండవ ముద్ర (130,131)

"నా యందు విశ్వాసముంచు వాడు నేను చేయు క్రియలు చేయును అని ఆయన చెప్పెను" ఓ మై!.... ఇప్పుడు ఈ కార్యములు తెలియపరచబడుచున్న ఈ బయలుపాటు సమయములో ఉన్నవాడు, **"ఓ, నా సహోదరుడా, దీనిని తప్పిపోవద్దు**."

– ఏడము (149)

"నాకు మూడు సంగతులు జరగవచ్చును. అది నా జీవితము యొక్క ముగింపుయై ఉండి మరియు ఈ **వేరొకరు** వచ్చుటయై యుండవచ్చును; ఆయన నడిపించునట్లు నేను మార్గమును తెరచియుంచాను, ఎందుకనగా గుర్తుంచుకొనుడి, ప్రసంగించుటకు వచ్చు ఆ **ఒకడు**, "పిల్లల **విశ్వాసమును** తండ్రుల వైపుకు త్రిప్పును" అను వాక్యపై ప్రసంగించును... బహుశా రానైయున్న **ఒక ప్రవక్తకు పునాదిని** వేయునట్లు సహాయకరముగా ఉండుటకై, కొన్ని చిన్న ప్రత్యేకమైన విషయములకై ప్రభువు నన్ను వాడుకొనెనని నేను నమ్ముచున్నాను..."

– యేసు పక్షమున నిలుచుట(37,38)

**ఇప్పుడు, ఈ సమయములో క్రీస్తు బ్రెన్‌హాము ఇక్కడ ఉన్నట్లైతే :**
ఆయన సంఘమునకు నన్ను చూపుచూ, ఈ విధముగా చెప్పియుండేవారు,

“గమనించండి, తూర్పు వైపున ఇండియాలో, తమిళనాడులో, వెల్లూరుకు చెందిన సహో॥ థామస్సే ఆ ప్రవక్త, అతని గూర్చే నేను నా యొక్క అనేక సందేశములలో చెప్పియున్నాను. ఆయన కొరకే నేను **పునాది వేసియున్నాను**. మీరు ఎత్తికొనుబడుటలో వెళ్ళుటకు ఆయనకు **చెవి యొగ్గండి.**

**ఇప్పుడు ఆయన జీవము గల వాక్యము నన్ను చూపించుచున్నది...**

“ ...నేను ఈ యొక్క చిన్న శరీరీమును వెంటనే దానితో కలుపగోరెదను. నేను వేచియుంటిని, నేను ఆశించితిని, ఏదైనా ఒక రోజున **ఆ గొప్ప వ్యక్తి** – నేను చెప్పినటువంటి **ఎలీషా** వంటి **ఆ గొప్ప ప్రవక్త** వచ్చును అని ఎదురు చూచుచూ విశ్వసించుచున్నాను. **ఆ వ్యక్తి** రంగము మీదకు వచ్చుటను చూచు వరకు నేను జీవించియుండవలెనని నేను ఎల్లప్పుడూ తలంచుచూ విశ్వసించుచున్నాను. అప్పుడు నేను నా చిన్న సంఘమును తీసుకుని వెళ్ళి, “సహోదరులారా, **ఇతడు ఈ వ్యక్తే**, మనము ఎదురుచూచిన **వ్యక్తి** ఈయనే” అని చెప్పుదును. దాని కొరకే నేను కాచుకొని ఉంటిని. అది ఒకవేళ ఇప్పటికి జరిగిపోయినట్లైతే అప్పుడు నేను ఇట్లు చెప్పుటకు ఎదురు చూచుచున్నాను, “సహోదరులారా **ఇదిగో ఈయనే**” చూడుడి, ఇక్కడ వచ్చుచున్నాడు అని చెప్పెదను. మరియు సంఘము ఆ స్థితిలో ఉండుటను నేను చూడగోరుచున్నాను”.

– యేసు పక్షమున నిలుచుట(22)

**సబినోకాన్యన్‌లో** క్రీస్తు బ్రెన్‌హామ్ పొందుకున్న **ఖడ్గము** ఇప్పుడు సహో॥ ఎస్.థామస్ చేతులలో ఉన్నది:

“పిమ్మట ప్రభువా, మీరు నాకు సహాయపడవలెనని నేను ప్రార్థించుచున్నాను. నేను ముసలివాడనగుటకు పారంభించితిని, ప్రభువా, నాకు ఇంకా ఎన్నో దినములు లేవని నాకు యెరిగియుంటిని,....మరియు నేను మరణించవలసిన సమయము వచ్చినప్పుడు... ప్రభువా, ఈ **పాత ఖడ్గమును** దీనితో నమ్మకముగా ఉండి, **సత్యమును** మోసుకుని వెళ్ళు వేరెవరికైనను అందించునట్లు నన్ను యుండనిమ్ము.”

– ఏడవ ముద్ర (122)

"ఏడుగురు దూతలు వచ్చుట నేను చూచితిని. లైఫ్ ప్రతిక దానిని ప్రచురించ లేదా.... ఏడుగురు దూతలు చేతిలో **ఖడ్గముతో** అక్కడ నిలబడిరి..."

– ఈస్టరు ముద్ర (105)

ఈ ఏడుగురు దూతలు అంత్యకాలములో దాయబడిన మర్మములను బయలుపరచుటకు వచ్చు ఏడుగురు వర్తమానికులుగా ఉన్నారు.(ముద్రలు 578) చేతిలో **వెండి ఖడ్గము** కలిగియున్న దూత ఏడవ ముద్ర వర్తమానికుడయిన సహో॥ ఎస్.థామస్ ను సూచించుచున్నది.

క్రీస్తు బ్రెన్‌హాము ఆయన సందేశములలో నా పేరును కూడా ప్రస్తావించియున్నారు.

"**తోమా** వలెనే, ఇతడు ప్రభువును చూచుటకు చివరి వాడు, కానీ ఇతను నమ్ముటకు ఆయనను చూడవలసియున్నాడు. చూడండి.. ఎప్పుడైతే అది జరుగుటను వారు చూస్తారో.... ఓ **థామస్** లోపలికి రా. కానీ అతడు కొద్దిగా ఆలస్యం చేసెను.

వారు ముందుగా చెప్పబడిన "**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**" అను కార్యములు సంభవించుటను చూచినపుడు, "**మీ నూనెలో కొంచెము మాకు కూడా ఇవ్వుడి**" అని అడిగెదరు". చూచారా."

– దేవుని చిత్తము లేకుండా దేవునికొక సేవచేయ యత్నించుట(49)

ఆత్మయొక్క ప్రథమ ఫలములును, మన స్వాస్థ్యము యొక్క సంచకరువును అయిన పరిశుద్ధాత్మ ఆది అపోస్తలుల ద్వారా జనులకు విస్తరించెను. అయితే, ఇప్పుడు ఈ ముగింపు సమయములో, **మన స్వాస్థ్యమైనటువంటి, "దేవుని సంపూర్ణత", దేవుని యొక్క ముద్రతో** క్రీస్తు యొక్క వధువును ముద్రించుటకు ప్రభువు లేపినటువంటి అంత్యకాల వర్తమానికుడయిన సహో॥ థామస్ ద్వారా మాత్రమే వెళ్ళును.

సహో॥ థామస్సే ఏలియా యొక్క ఆత్మను కలిగియున్న "**ఈ ఏడవ దేత**" ఇతను ప్రత్యక్షపరచబడిన ఏడుగురు దేవుని కుమారులలో ఏడవ వాడు. మలాకి 4:5,6 మరియు ప్రకటన 10:1-7లో ఆయనను గూర్చిన సూచనలున్నవి.

ఈయన కొరకే క్రీస్తు బ్రెన్‌హాము **పునాది** వేసియున్నారు.

ఏడవ ముద్రను విప్పుటకు ఏర్పరచబడిన ఇద్దరు ప్రవక్తలలో సహో॥ థామస్ రెండవ ప్రవక్తగా ఉన్నారు.

“ఇప్పుడు గమనించండి, ఇది మిమ్ములను ఉక్కిరి బిక్కిరి చేయకుండా చూచుకొనుడి, అయితే గమనించండి, **ఆ ముద్రను** విప్పినది ఎవరు? **ప్రవక్తలు**”.

– ఆరవ ముద్ర(104)

క్రీస్తు బ్రెన్‌హాము ముద్రలను విప్పినపుడు అది సాయంకాల సమయములో ఆయన సందేశము యొక్క మొదటి ముగింపు పరిచర్య. (ముద్రలు 525) కాని దాయబడిన మర్మము సరిగ్గా ప్రభువు యొక్క రాకడకు ముందు అర్ధ రాత్రి సమయములో ఈ **రెండవ ప్రవక్త** ద్వారా బయలుపరచబడవలసియున్నది.

(1) ఈ “**విప్పబడిన ముద్రలను**” బయలుపరచుట ద్వారా (ముద్రలు 223) అనగా ముద్రలు విప్పబడినవి కాని ఇంకా బయలుపరచబడవలసియున్నవి.

(2) యోహాను 14:12 యొక్క ప్రత్యక్ష్యత బయలుపరచబడనున్నది (ముద్రలు 112) యోహాను 14:12 యొక్క ప్రత్యక్ష్యత ఇంకా బయలుపరచబడలేదు. ఇది **సీయోను పర్వతము** (నిజమైన వధువు సంఘము) మీద **గొప్ప విందు**గా ఉన్నది.

(3) “ ...ఈ గొప్ప ప్రత్యక్ష్యత – **బయలుపరచబడిన మర్మము** నీకు తెలియపరచబడినపుడు నీవు ఈలోక కార్యములన్నింటినీ విసర్జించెదవు”

– దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను(190)

ప్రభువు ఈ మూడు కార్యములను తూర్పు వైపున భారత దేశములో సహో॥థామస్ ద్వారా బయలుపరచెను – ఈ విధముగా ఇది అర్ధరాత్రి సమయములో క్రీస్తు బ్రెన్‌హాము సందేశము యొక్క **రెండవ ముగింపు** పరిచర్య.

సహో॥ థామస్ **రెండవ సారి – ఏలియా ఆత్మచేత నింపబడిన పూజ్య (సున్నా) సమయ వర్తమానికుడు.**

“ఇప్పుడు మనము ఏడవ సంఘకాలమైన లవొదికయ సంఘకాలములో

ఉన్నాము. మరియు అవరోహణ లెక్కింపు క్రమములో ఆ **గొప్ప వర్తమానికుడైన ఏలియా రెండవ సారి కనబడుటకు** మనము చూచుచున్నాము. ఆయన కనబడిన

వెంటనే, అదే పూజ్య సమయము మరియు సంఘము తన గృహమునకు ఎత్తబడును."

– అవరోహణ లెక్కింపు (71)

ఏడు దేవుని యొక్క పరిపూర్ణ సంఖ్యగా ఉన్నది. మరియు ఇప్పుడు ఆయన మనకు సరియైన అవరోహణ లెక్కింపు క్రమమును ఇచ్చియున్నారు, ఆయన అవరోహణ లెక్కింపు క్రమము పది కాదు కాని ఏడు....

**సంఘదూతల పేర్ల యొక్క అవరోహణ క్రమము**

| | |
|---|---|
| 7. "లెక్కింపబడిన మొదటి సంఖ్య ఎఫేసు" | **పౌలు** |
| 6. "లెక్కింపబడిన రెండవ సంఖ్య స్ముర్న" | **ఐరేనియస్** |
| 5. "లెక్కింపబడిన మూడవ సంఖ్య పెర్గమ" | **మార్టిన్** |
| 4. "నాల్గవది తుయతైర" | **కొలంబా** |
| 3. "ఐదవది సార్దీస్" | **మార్టిన్ లూథర్** |
| 2. "ఆరవది ఫిలదెల్ఫియ" | **జాన్ వెస్లీ** |
| 1. "మరియు ఏడవది లవొదికయ" | **ఏలియా** |

1. మరియు ఏడవది లవొదికయ – ఏలియా

క్రీస్తు బ్రెన్హాము అవరోహణ లెక్కింపు క్రమములో ఒకటవ సంఖ్యలో దూతగానున్నారు. సున్న(పూజ్యము) వచ్చుటకు మనము మరొక సారి లెక్కించవలెను, మరియు వర్తమానికుడు రెండవ ఏలియాగా ఉండును. లవొదికయ సంఘ కాలము తరువాత వచ్చు సంఘకాలము **మరొక ఎఫెసు సంఘ కాలము.** (ఒక నమ్మలేని నిజము అను వర్తమానమును చదవండి)

**సున్నను అవరోహణ క్రమములో లెక్కించుట.**

0. "ఎనిమివది లవొదికయ సంఘకాలములో రెండవ

"ప్రకటన 10, మలాకీ 4, మరియు లూకా 17:22 తదితర లేఖనముల ప్రకారముగా **ఒక ఎఫెసీ సంఘము కాలము** వచ్చునని మనకు వాగ్దానం చేయబడినది. స్నేహితులారా, అది వాగ్దానము చేయబడినది. ఈ ఏడు మడతల మర్మములుగా ఉన్న దేవుని యొక్క వాక్యము బయలుపరచబడుటకు, మనకు ఒక ఎఫెసీ సంఘ కాలము రావలసియున్నది. మరియు ఇది లవొదికయ సంఘకాలములో జరుగవలసియున్నది."

– ఒక నమ్మలేని నిజము(33)

"మనకు ఏడు సంఘకాలములున్నవి, మరియు లవొదికయ సంఘకాలములో **మరొక ఎఫెసీ సంఘకాలము** వచ్చునని మనకు వాగ్దానం చేయబడినది. అది నిజము. మరియు యేసు క్రీస్తు వాగ్దానము చేసినట్లుగా మనము ఇప్పుడు అక్కడే ఉన్నామని నా హృదయమంతటితో నేను నమ్ముచున్నాను."

– ఒక నమ్మలేని నిజము (54)

"అది ఒక నమ్మలేని నిజముగా ఉండును. ఎందుకనగా, చూడ లేని దానిని ప్రత్యక్షత లేకుండా తెలిసికొనుటకు ఎవరికీ ఎటువంటి అవకాశము లేదు. అది నిజము... ఎఫెసు సంఘకాలము ఇక్కడ ఉన్నది. అది సంఘ శాఖలను మరియు మహిమ దేశమును కలుపు **వారధి**గా ఉన్నది. **మనము చెప్పుచున్నది సత్యమని** వారు నమ్మెదరు, ఆయన దీనిని వాగ్దానము చేసెను.

– ఒక నమ్మలేని నిజము (72)

అంత్యకాల వర్తమాన విశ్వాసులమని పిలువబడుచున్నవారు, సంఘశాఖల యొక్క ఆత్మ చేత చుట్టబడి ఇంకనూ విచ్ఛిన్నమవుతున్న లవొదికయ ద్వారా నాశనము వైపుకు నడుచుచున్నారు.


నిజమైన పెండ్లికుమార్తె, సహో॥ ఎస్.థామస్ యొక్క నాయకత్వములో తన యొక్క స్వాస్థ్యమును పొంది, **ఎత్తబడుటకు సిద్ధముగా ఉన్న మరొక ఎఫెసు సంఘకాలము**లోనికి ప్రవేశించినది.

సహో॥ థామస్ సంఘమునకు రెండవ ఏలియాగా, ఎలీషాగా మరియు నిజమైన ఏలియాగా ప్రస్తావించబడ్డారు (ముద్రలు- 327, 329, 297)

సన్‌సెట్ పర్వతము యొద్ద క్రీస్తు బ్రెన్‌హాము కలుసుకొన్న ఆ ఏడుగురు దూతలు ఈ అంత్యకాలములో రానైయున్న ఏడుగురు దూతలను సూచించుచున్నారు. మరియు క్రీస్తు బ్రెన్‌హాము యొక్క దృష్టిని ఆకర్షించిన ఏడవ దూత, ప్రత్యేకముగా కనబడుచూ, పెద్ద వాడియైన రెక్కలను కలిగి, ప్రకాశవంతముగా, తన ఛాతిని ముందుకు చాచినట్లుగా ఉండి, క్రీస్తు బ్రెన్‌హామును తీసికొని పైకి ఎత్తిన ఈ దూత, ఏడవ ముద్ర వర్తమానికుడైన సహో॥ థామస్‌కు కేవలము ఒక సూచనగా ఉన్నది. (ముద్రలు-560, 561)

మొదటి బైబిలు అయిన **రాశి చక్రము గుర్తులో, మిధునరాశి** (జెమిని) లో **బూర ఊదుచున్న కవలలలో** సహో॥ థామస్ **రెండవ బూరను ఊదువాడు.** క్రీస్తుబ్రెన్‌హాము మొదటి బూరను ఊదువాడు. **థామస్** అనగా **కవలల్లో ఒకరు** అని అర్థము.


**రాశి చక్రము గుర్తులో, మిధునరాశి (జెమిని) లో బూర ఊదుచున్న కవలలు**




క్రీస్తు బ్రెన్‌హాము ముద్రలను విప్పినప్పుడు, అది ప్రకటన 10:1-7 లోని గొప్ప దూత తన యొక్క **ఎడమ పాదము**ను (మొదటి అడుగు లేదా ముద్రలను విప్పుట యొక్క మొదటి దశ) పడమర వైపున భూమిపై ఉంచుట (భూమి = అమెరికా)

అది యేసుక్రీస్తు పడమరలో **తెల్ల గాడిద** పై స్వారీ చేయుట.

– ఆ పర్వతం మీద ఆకర్షణ ఏమిటి (44)




ఇప్పుడు సహో॥ థామస్ ''విప్పబడిన ముద్రలను'' (ముద్రలు 223) బయలు పరచుట, మరియు గొప్ప **విందయిన** (ముద్రలు 112) యోహాను 14:12 యొక్క ప్రత్యక్షతను తెలియపరచుట మరియు గొప్ప ప్రత్యక్షతయైన '**ఈ బయలుపరచబడిన మర్మము**' (దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను 59) ను తెలియపరచుట, గొప్ప దూత తన **కుడి పాదమును** (రెండవ అడుగును లేదా ముద్రలను విప్పుట యొక్క రెండవ దశ) **తూర్పు దిక్కున ఇండియాను** సూచించుచున్న **సముద్రముపై** (జనులు జనసమూహములు) ఉంచుట.

ఇప్పుడు ఇది యేసుక్రీస్తు తూర్పున **నల్ల గాడిద** పిల్లపై స్వారీ చేయుట. మరియు ఇది "**నేను మరొకసారి ఈ మార్గము గుండా ప్రయాణించెదను!**" యొక్క నెరవేర్పు

**కేక**

**ప్రధాన దూత యొక్క శబ్దము**, మరియు **దేవుని యొక్క బూర** :

లోకములోని జనుల దృష్టిని ఆకర్షించి, ఈ చివరి కాలములో దేవుడు దిగివచ్చాడని తెలియజేయుటకు పరలోకము చేత నిరూపింపబడిన అద్భుత కార్యములతో కూడిన క్రీస్తు బ్రెన్‌హాము యొక్క సందేశములే, **ఆ కేకగా** ఉన్నది.

సహో॥ థామస్ యొక్క నిరూపింపబడిన వాక్య సందేశము పెండ్లి కుమార్తెకు **ఉజ్జీవమును** తీసికొని వచ్చెను,

"పెండ్లి కుమార్తె ఇంకనూ ఉజ్జీవము కలిగిలేదు. అక్కడ ఉజ్జీవము లేదు, వధువు ను కదిలించుటకు ఇంకా దేవుని యొక్క బయలుపాటు లేదు, చూశారా?

దానికొరకై మనమిప్పుడు ఎదురుచూచుచున్నాము. ఆమెను మరలా మేల్కొల్పుటకు ఆ ప్రత్యక్షపరచబడని ఏడు ఉరుములు కావలయును. ఆయన దానిని పంపును. ఆయన దానిని వాగ్దానము చేసియున్నారు. ఇప్పుడు గమనించుడి."

– మూడవ ముద్ర(72)

**ప్రధాన దూత శబ్దమే** వారి యొక్క **విశ్వాసమును** తండ్రుల వైపుకు త్రిప్పినది. ఈ ప్రధాన దూత **శబ్దము** దేవుని యొక్క సింహాసనమునకు వెళ్ళి **ప్రతిధ్వనిగా** భూమికి తిరిగి వచ్చినపుడు, అది **దేవుని యొక్క బూర**గా వచ్చును. ప్రధాన దూత యొక్క శబ్దమే మనుష్యకుమారుని బయలుపరచుట. అది తలరాయి సంఘముతోను అనగా పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తె తో కలుపబడును. ఇదే గొర్రెపిల్ల యొక్క వివాహము. ఇప్పుడు పెండ్లికుమార్తె, "పెండ్లి కుమారుడైన క్రీస్తుతో అదృశ్యమైన ఐక్యత పొందియున్నది." గొర్రెపిల్ల వివాహం ముగించబడినది... సహో॥ ఎస్.థామస్ యొక్క పరిచర్యలో గొర్రెపిల్ల యొక్క వివాహం ముగింపబడి పెండ్లి విందు కొరకు మనము ఎత్తబాటులో వెళ్ళుచున్నాము.

**క్రీస్తు బ్రెన్‌హామ్ మొదటి ఏలియాగా ఉన్నారు, అతను ముద్రలను విప్పియున్నారు, మరియు ఆయన సంఘమునకు మర్మములను బయలుపరచలేదు..**

**ఆయన ముద్రలు విప్పారు, మరియు మరలా దానిని విడిచిపెట్టారు మరియు ఆయన ముద్రలను వివరించకుండా వాటిని విడిచిపెట్టబడిన చివరలుగా (విడిచిపెట్టబడిన మర్మాలు) ఉంచారు.**

**కాబట్టి విప్పబడిన ముద్రలను సంఘమునకు తెలియజేయుటకు, మరియు విడిచిపెట్టబడిన చివరలను ముడి వేయుటకు మరియు సంఘమునకు మర్మములను బయలుపరచుటకు దేవుడు ఏలియా యొక్క ఆత్మను మరియు శక్తిని కలిగియున్న మరొక వ్యక్తిని (సహో॥ ఎస్.థామస్) లేపియున్నారు.**

# సీయోను పర్వత బల ప్రదర్శన

ఇది **సీయోను పర్వతము** పై ఏర్పాటు చేయబడిన విందు.

"ఈ (సీయోను) పర్వతముమీద సైన్యములకధిపతియగు యెహోవా సమస్తజనములకు ఉత్తమమైన వాటితో విందు చేయును.(భూమిపై ప్రభువు యొక్క పాలనను ప్రారంభించే గొప్ప పట్టాభిషేక వేడుకకు సూచనగా ఉన్నది)... ఈ విందు... మూలుగుగల క్రొవ్వినవాటితోను, మడ్డిమీది నిర్మలమైన ద్రాక్షారసముతో చేయును.."

– యెషయా 25 : 6

ఈ విందుకు వచ్చిన వారు, ప్రభువు వారి తలంపును నూతనపరచెను. తలంపు నూతనపరచబడినందు వలన వారు రూపాంతరము చెందియున్నారు. (రోమా 12 : 2). ఈ ప్రకారముగా వారు పూర్తిగా ముదిరిన **ధాన్యపు గింజలుగా – క్రీస్తులుగా** మార్చబడియున్నారు. వారు సమకూర్పు యొక్క ధాన్యపు గింజలు మరియు వారు ఇప్పుడు ఎత్తబాటు కొరకు సిద్ధముగా ఉన్నారు. హెబ్రీ 13 : 8 యొక్క ఈ నిజమైన ప్రత్యక్షత, ఆ చిన్న శేష జనమును **"మరొక ఎఫెసీయుల సంఘము"** లోనికి ప్రవేశింపజేసియున్నది, ఇదే లవొదికయ సంఘమునకు మరియు మహిమ దేశమునకు మధ్య వారధిగానున్నది.

"ఈ **(సీయోను)** పర్వతముమీద సైన్యములకధిపతియగు యెహోవా సమస్తజనములకు **ఉత్తమమైన వాటితో విందు చేయును** . (అంధకారము, తీర్పు మరియు భయభ్రాంతులు అలుముకుని పెరుగుచున్న వేళ, **భూమిపై**

**ప్రభువు యొక్క పాలనను ప్రారంభించే** ఆయన **పట్టాభిషేక** వేడుకకు సూచనగా ఉన్నది) మడ్డిమీదనున్న ద్రాక్షారసముతో – మూలుగు గల క్రొవ్వినవాటితో మడ్డిమీది నిర్మలమైన ద్రాక్షారసముతో విందుచేయును.

సమస్తజనముల (దు:ఖములో ఉన్నవారు) **ముఖములను కప్పుచున్న ముసుగును** సమస్త జనముల మీద పరచబడిన తెరను (మిక్కిలి భ్రష్టమైనదానిని) ఈ పర్వతము మీద ఆయన తీసివేయును.

మరెన్నడును ఉండకుండ మరణమును ఆయన మ్రింగి వేయును (విజయమందు; ఆయన యుగయుగములకు మరణమును నిర్మూలము చేయును) ప్రభువైన యెహోవా ప్రతి వాని ముఖము మీది బాష్ప బిందువులను తుడిచివేయును, **భూమిమీద నుండి తన జనులనిందను తీసివేయును ఈలాగున జరుగునని** యెహోవా సెలవిచ్చియున్నాడు.

**ఆ దినమున జనులీలాగు నందురు ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొని యున్న మన దేవుడు** మనము కనిపెట్టుకొనిన యెహోవా ఈయనే ఆయన రక్షణనుబట్టి సంతోషించి ఉత్సహింతుము.

**యెహోవా హస్తము ఈ పర్వతము (సీయోను) మీద నిలుచును,** (పాత) పెంటకుప్పలోని (మురికి) నీటిలోని వరిగడ్డి త్రొక్కబడునట్లు మోయాబీయులు తమ చోటనే త్రొక్కబడుదురు.”

– యెషయా 25 : 6

“ఈ ఘనమైన పురాతన పరిశుద్ధాత్మ సంఘము ఈ దినములలో ఒక దినమున బయటకు రానైయున్నది మరియు అది మీరు మరెన్నడు చూడని విధముగా ప్రకాశించబోవుచున్నది.”

– ప్రకటన, చిహ్నముల పుస్తకము (35)

“ఓ, ఆ గొప్ప పరిశుద్ధ సంఘము ఈ కార్యములను చేయుటకు కేవలము

తన సామర్థ్యమును గ్రహించిన యెడల.... పరిశుద్ధాత్మ పూర్తిగా సంఘము యొక్క నియంత్రణలో ఉండును, అప్పుడు భయములన్నియూ తొలగిపోవును మరియు ఆ సంఘము సామర్థ్యమును కలిగియుండును, చూచారా ? ఎందువలన? పరలోకమునకు సొంతమైనవన్నియు వారికి చెందియున్నవి. ఎందుకనగా వారు సింహాసనము యొక్క **ప్రతినిధులైయున్నారు.**"

**–** హెబ్రీయులకు వ్రాసిన పత్రిక మీద ప్రశ్నలు మరియు జవాబులు (30)

"ఆయన తన సంఘముపై పరిశుద్ధాత్మ యొక్క **బంగారు నూనె**ను కుమ్మరించును, మరియు సహోదరుడా, పరలోకము నుండి **అగ్ని కుమ్మరింపబడును** , మీరు ఇంతవరకు చూడనటువంటి సూచక క్రియలు మరియు అద్భుత కార్యములను చూచెదరు."

– మనమెందుకు ఒక శాఖ కాదు? (86)

"**జీవముగల దేవుని** సంఘము ఒక గోళములోనికి వెళ్లి, ప్రపంచమంతటినీ కదిలించబోవుచున్నదని నేను నమ్ముచున్నాను... ఓ, అది అతి త్వరలో జరగనైయున్నది... ఆ అభిషేకము జీవముగల దేవుని సంపూర్ణ సంఘమును తాకనైయున్నది మరియు ఆమె ఒక కవాతుచేయు గొప్ప సైన్యము వలె తన స్థానములో నిలబడును. ఒక మాట ద్వారా రోగులు స్వస్థపరచబడును. గ్రుడ్డివారు చూపునొందుదురు, చెవిటివారు విందురు, మరణించినవారు తిరిగి లేతురు మరియు దేవుని సామర్థ్యము, జీవముగల దేవుని సంఘముతో కలసి ప్రపంచాన్ని కదిలించును.

– ఆ పర్వతముతో మాట్లాడుము (62)

"సంఘములోనికి ఒక సామర్థ్యము రానైయున్నది. మరియు అది వచ్చినప్పుడు, వారు పలికిన మాటను బట్టి దానంతటది సృష్టింపబడులాగున, పరిశుద్ధాత్మ ఆ జనులను బహుగా అభిషేకించును, మనము సామర్థ్యమును

చూడలేదా... అప్పుడు విమర్శకుల నోళ్ళు మూయబడును"

– ఆయనకు చెవి యొగ్గుడి (38)

నిన్న, నేడు మరియు నిరంతరము ఒకటే రీతిగా ఉన్న ప్రభువైన దేవుడు ఈ విమోచన వర్తమానమును నిరూపించి, రుజువుపరచుటకు వాగ్దానము కూడా చేసియున్నారు.

ఈ దత్తపుత్రత్వ సమయమునందు ప్రభువు తన సంపూర్ణతను, తన సామర్థ్యమును, మరియు తన పునరుత్థానమును సంఘములో కుమ్మరించెదనని వాగ్దానము చేసియున్నాడు.

ప్రభువు గడచిన ఇరవై ఐదు సంవత్సరములుగా, తన పరిపూర్ణతను వధువులో కుమ్మరించుచూ ఇప్పుడు పూర్తిగా ఉంచియున్నాడు. **ఇప్పుడు మనము దేవుని యొక్క సామర్థ్యము అను మరొక దశలోనికి ప్రవేశించుచున్నాము.** ఇప్పుడు లోకము దేవుని యొక్క గొప్ప సామర్థ్యము (డైనమిక్ పవర్) వధువు ద్వారా బయలుపడుటను చూచుటకు సమయము ఆసన్నమైనది.

"చివరి దినపు వర్తమానికుడు దేవుడు నిర్ణయించిన కాలములో ప్రత్యక్షమగును.

అతడు వాక్యమునకు అంకితమయి యుండుట మనము చూచెదము. అతడు ఖచ్చితముగా సూచించబడును (ప్రకటన 10:7 వాక్యములో చూపింపబడును,) మరియు దేవుడు తన యొక్క పరిచర్యను నిరూపించును. ఏలియావలె అతడు సత్యమును బోధించును మరియు **సీయోను పర్వత బల ప్రదర్శన**కు సిద్ధముగా యుండును."

–పెర్గమ సంఘ కాలము (61)

సంఘమునకు ఈ చివరి సందేశము ఒక మానవుని తలంపు నుండి కాదు. కానీ ఇది పరలోకములోని దేవుని యొక్క సింహాసనము వద్ద నుండి ఉండును. ఇప్పుడు, **సీయోను పర్వత బలప్రదర్శన** ద్వారా ఈ పరలోకము పంపిన వర్తమానమును నిరూపించుటకు సమయము ఆసన్నమైనది.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో ఆకాశమునుండి అగ్ని పడును.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో పర్వతములు తొలగించబడును.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో మునుపెన్నడూ జరగని గొప్ప అద్భుతములు మరియు సూచనలు సంభవించును.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో ఆకాశము నుండి అగ్నిపడి క్రైస్తవ సంఘములను నాశనము చేయును మరియు ఆ భవనములు కూల్చివేయబడును.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో గ్రుడ్డివారు చూచెదరు.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో చెవిటి వారు వినెదరు.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో మూగవారు మాట్లాడెదరు.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో కుంటివారు నడిచెదరు.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో కోల్పోయిన అవయవములు సృష్టింపబడును.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో కుష్టు వ్యాధిగల వారు బాగుచేయబడుదురు.

క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో మరణించిన వారు తిరిగి లేచెదరు.

సీయోను పర్వతము – విమోచింపబడిన సంఘము యొక్క బల ప్రదర్శనలో, దేశాన్ని పరిపాలించు ప్రధాని మొదలుకొని వీధిలో ఉండు సాధారణ భిక్షగాడు వరకు, లోకంలో ఉన్న ప్రతి ఒక్కరూ భయముతోను, వణుకుతోను మోకరించి, క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువు అని అంగీకరించెదరు. అప్పుడు, సకల ప్రపంచము ప్రభువైన క్రీస్తు బ్రెన్‌హామ యొక్క పాదముల వద్ద లోబడియుండును.

లాస్ ఏంజెల్స్ పట్టణము మరియు మరెన్నో సముద్రతీర ప్రాంతములు సముద్రము అడుగునకు మునిగిపోవును. ఇంగ్లండ్ కూడా సముద్రము దిగువకు వెళ్ళిపోవును.

వధువు యొక్క పరిచర్యలో సృష్టి ఉండును. మరియు ఈ సీయోను పర్వత

బల ప్రదర్శన నందు క్రీస్తు బ్రెన్‌హామ్ ప్రజల యెదుట స్థిరపరచబడును. ఈ సమయమందు, దేశాన్ని పరిపాలించు ప్రధాని మొదలుకొని సాధారణ భిక్షగాడి వరకు, ప్రతి ఒక్కరూ మోకరించి, ప్రతీ నాలుక **క్రీస్తు బ్రెనహామే ప్రభువు** అని భయముతోను, వణుకుతోను అంగీకరించెదరు. ఈ సీయోను పర్వత బల ప్రదర్శన అన్ని మతములకు ఒక ముగింపును తీసుకుని వచ్చును.

ఇది అన్ని మతములకు ఒక ముగింపును తీసుకుని వచ్చును. మరియు ప్రతి ఒక్కరూ **క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువని అంగీకరించెదరు.**

క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువని నిరూపించి, రుజువు పరచుటకు అతి త్వరలో సంభవింపబోవు ఈ కార్యాలన్నీ, ఇప్పుడు, పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యక్షత ద్వారా అది జరుగుటకు ముందుగానే మనము చెప్పుచున్నాము. సీయోను పర్వత బల ప్రదర్శన సమయములో ప్రతి విమర్శకుని నోరు మూయబడును మరియు ప్రతి ఒక్కరూ మోకరించి, ప్రతీ నాలుక క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువు అని భయముతోను, వణుకుతోను అంగీకరించెదరు.

**ఆమేన్ ఆమేన్**

**ఇదే సత్యము**